**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము**
**అటవీ శాఖ**

సూచిక సంఖ్య : 18/2014,
తేది : 31.10.2018

సహాయ అటవీ సంరక్షణాధికారి వారి కార్యాలయము,
కావలి. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

## <u>తుది నోటీసు</u>

ఇందు మూలముగా తెలియజేయడము ఏమనగా, ఎర్రచెందనము దుంగలను అనాధికారముగా రవాణా చేస్తూ పట్టుబడిన (20) వాహనాలను అనంతసాగరం, సీతారామపురం, కలిగిరి, ఉదయగిరి, కోవూరు, దుత్తలూరు, కావలి రూరల్, బిట్రగుంట, బుచ్చిరెడ్డిపాళెం మరియు సంగం, పోలిసు శాఖలుకు సంబందించిన ఉదయగిరి రేంజి వారిచే స్వాధీనం చేసుకోబడినవని తెలియజేయడమైనది. ఎర్రచందనము దుంగలను అక్రమంగా రవాణా చేయుట ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టము, 1967 ప్రకారము నేరము, కనుక ఈ దిగువ తెలిపిన వాహనాలకు చెందినవారు అధీకృత అధికారి మరియు సహాయ అటవీ సంరక్షణాధికారి, కావలి వారి ఎదుట వాహనమునకు సంబందించినటువంటి ఆర్.సి.బుక్, రిజిస్ట్రేషన్ వంటి డాక్యుమెంటరీ ఋజువులతో తేది. 26/11/2018 ఉదయం. 11.00 గంటలకు విచారణ కొరకు సహాయ అటవీ సంరక్షణాధికారి వారి కార్యాలయము, కావలి నందు హాజరు కావలెను. హాజరు కాని పక్షములో ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టము, 1967 యొక్క సెక్షన్ 44-(2) ఎ మరియు 32 (బి) (సవరణ తరువాత) క్రింద నిర్దిష్ట పరిచిన నిబందనల ప్రకారము ఎటువంటి నోటిసులు ఇవ్వకుండానే స్వాధీన పరుచుకున్న వాహనాలను ప్రభుత్వ పరము చేయబడుననీ ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. స్వాధీన పరుచుకున్న వాహనముల జాబితాను <u>**www.apforests.gov.in**</u> వెబ్‌సైట్ నందు చూసుకొనవచ్చును.

31/10/18

(శ్రీమతి జి. మంగమ్మ)
అధీకృత అధికారి మరియు సహాయ అటవీ సంరక్షణాధికారి(యఫ్.ఎ.సి)
కావలి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
పిన్ నెం. 524201.